**OFFICE OF THE**
**COMMISSIONER & DIRECTOR OF AGRICULTURE,**
**TELANGANA, HYDERABAD.**

**No.Prtg.(3)Adv.News/2020** **Dated:18-03-2020**

The Copies of News Items appeared in the daily news papers on 18-03-2020 are hereby communicated for your kind information.

18.03.2020-EENADU-MAIN EDITION:

Clipping-1

## రూ. లక్ష లోపు రుణానికి విముక్తి



- 2014 ఏప్రిల్ 1 నుంచి తీసుకున్న అప్పులకు మాత్రమే మాఫీ వర్తింపు
- అంతకు ముందు తీసుకుంటే చెల్లదు
- కుటుంబంలో ఎంతమంది పేరిట రుణం ఉన్నా పరిమితి రూ.లక్ష వరకే
- బంగారంపై తీసుకున్న వ్యవసాయ రుణాలూ రద్దు
- రుణమాఫీ పథకం అమలుకు మార్గదర్శకాలు జారీ

- రూ.25,000 లోపు బాకీ ఉన్న రైతులకు ఒకేసారి మాఫీ.
- నేరుగా చెక్కులు.
- రూ.25,000 నుంచి రూ.లక్ష వరకూ బాకీ ఉన్నవారికి 4 వాయిదాల్లో
- రైతు కుటుంబంలో సభ్యులందరికీ కలిపి ఉన్న బకాయిలు రూ.లక్షలోపు ఉంటే అన్నీ మాఫీ చేస్తారు.
- రూ.లక్ష దాటితే చేయరు.

ఈనాడు, హైదరాబాద్ : రైతు కుటుంబంలో ఎందరికి ఎంత భూమి ఉన్నా, ఎన్ని పంటరుణాలు తీసుకున్నా కుటుంబ సభ్యులందరికీ కలిపి రూ.లక్ష మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బంగారంపై తీసుకున్న వ్యవసాయ రుణాలు మాఫీ కానున్నాయి. రుణమాఫీ పథకం అమలుకు వ్యవసాయశాఖ మంగళవారం మార్గదర్శకాలు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాది 2014లో ప్రభుత్వం తొలిసారి పంటరుణాలను మాఫీ చేసింది ...

మిగతా 2లో

# రూ.లక్షలోపు రుణానికి విముక్తి



వివరాలివీ..

అప్పుల వివరాలతో ప్రత్యేక పోర్టల్

18.03.2020-SAKSHI=MAIN EDITION:

Clipping-3

# నాలుగు విడతల్లో రుణమాఫీ

## రూ.25 వేల లోపుంటే ఒకేసారి మాఫీ

**చెక్కుల రూపంలో సొమ్ము అందజేత • కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ వర్తింపు**

సాక్షి, హైదరాబాద్: వడ్డీతో సహా రూ.లక్ష వరకు ఉన్న వ్యవసాయ పంటల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. గతంలోలాగే ఈసారి కూడా నాలుగు విడతల్లో రుణమాఫీ అమలు చేయనుంది. వ్యవసాయ రుణమాఫీ పథకం–2018 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రకటిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్వల్పకాలిక పంట రుణాలు, బంగారం తాకట్టుపై గ్రామీణ ప్రాంతాల్లో తీసుకున్న పంట రుణాలకు రుణమాఫీని వర్తింపజేసింది. కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేయనున్నారు. దీని ప్రకారం 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబర్ 11 వరకు రైతులు తీసుకున్న, రెన్యువల్ చేసుకున్న పంట రుణాలు, వడ్డీలు కలుపుకొని రూ.లక్ష మించకుండా అర్హులైన వారందరికీ రుణమాఫీ వర్తింపజేయనున్నారు. రైతులు పంటకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకుని కొనుగోలు చేసే విధానానికి స్వస్తి చెప్పేందుకు సీఎం కేసీఆర్ హామీకి అనుగుణంగా సంస్థాగత రుణాలను మాఫీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర తీసుకున్న వారికి ఇది వర్తించదు. రైతు కుటుంబం అంటే భర్త, భార్య వారి మీద ఆధారపడి ఉన్న పిల్లలను పరిగణనలోకి తీసుకుంటారు. రూ.లక్షలో ప్రాసెసింగ్ ఫీజు, లీగల్ చార్జీలు, ఇన్సూరెన్స్ వంటివి ఉండవు. ఇటీవల అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ.25 వేల వరకు ఉన్న పంట రుణాలు తీసుకున్న రైతులకు ఒకే దశలో మాఫీ చేస్తారు. మిగతా రైతులకు మిగిలిన మొత్తాన్ని 4 దశలుగా మాఫీ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రుణమాఫీ సొమ్మును రైతులకు చెక్కుల రూపంలో చెల్లించనున్నారు.

**అర్హుల గుర్తింపు ఇలా..**

- మొదటి సారి మాఫీ చేసినప్పుడు తీసుకున్న కటాఫ్ తేదీ తర్వాత 2014 ఏప్రిల్ 01 నుంచి 2018 డిసెంబర్ 11 వరకు రైతులు తీసుకున్న, రెన్యువల్ పంట రుణాలు, వడ్డీలు కలుపుకొని రూ.లక్ష మించకుండా మాఫీ చేస్తారు.

**వీటికి వర్తించదు..**

- భాగస్వామ్య (టై అప్) రుణాలు, మూసేసిన పంట రుణాలు/రైటాఫ్ చేసిన రుణాలు
- జాయింట్ లయబిలిటీ గ్రూప్ (జేఎల్‌జీ)/రైతు మిత్ర గ్రూప్ (ఆర్‌ఎంజీ)/లోన్ ఎలిజిబిలిటీ కార్డు (ఎల్‌ఈసీ)లకు ఇచ్చిన రుణాలు
- రీస్ట్రక్చర్డ్/రీషెడ్యూల్డ్ రుణాలు
- రుణమాఫీ ప్రయోజనం రైతులకు అందించేందుకు ఐటీ వ్యవస్థ లేదా పోర్టల్‌ను వ్యవసాయ శాఖ తయారు చేయాలి. రైతుల సమాచారం కోసం, వారి రుణాల మొత్తం వంటివి ఫైనల్ చేసేందుకు దీన్ని వినియోగించాలి.

**రైతుల జాబితాల తయారీ ఇలా..**

- 2018 డిసెంబర్ 11 నాటికి స్వల్పకాలిక పంట రుణాలు బకాయిపడిన రైతుల జాబితాల (ఏ–లిస్టు)ను గ్రామాల వారీగా ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో ప్రతి రుణ సంస్థ (బ్యాంకు) బ్రాంచీ తయారు చేయాలి.
- బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న పంట రుణాల మాఫీ గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే వర్తించనుంది. 2018 డిసెంబర్ 11 నాటికి ఇలాంటి రుణ బకాయిలు కలిగిన రైతుల జాబితాల (బీ–లిస్టు)ను ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో గ్రామాల వారీగా ప్రతి బ్యాంకు తయారు చేయాలి.
- బంగారం తాకట్టుపెట్టి అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకులు/బ్రాంచీల నుంచి తీసుకున్న పంట రుణాలకు మాఫీ వర్తించదు. అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకులకు సంబంధించిన గ్రామీణ బ్రాంచీల నుంచి బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న పంట రుణాలకు మాఫీ వర్తించనుంది.



- స్వల్పకాలిక పంట రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో బంగారంపై తీసుకున్న పంట రుణాలకు సంబంధించిన రైతుల జాబితాలను బ్యాంకు బ్రాంచీల మేనేజర్లు పోల్చి చూసి రూ.లక్ష వరకు రుణ బకాయిలు కలిగిన రైతు తుది జాబితాల (సి–లిస్టు)ను నిర్దేశిత నమూనాలో రూపొందించాలి. స్వల్ప కాలిక పంట రుణాలు తీసుకున్న రైతుల జాబితాలు, గ్రామీణ ప్రాంతాల్లో పంట రుణాలు తీసుకున్న రైతుల జాబితాలు, తుది రైతుల జాబితాలను లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో పాటు జిల్లా కలెక్టర్లకు బ్రాంచీ మేనేజర్లు పంపాలి.
- కొందరు ఒకటి కంటే ఎక్కువ బ్రాంచీల నుంచి పంట రుణాలు పొంది ఉంటారు. ఒక బ్యాంకుకు చెందిన వేర్వేరు బ్రాంచీలు లేదా ఇతర బ్యాంకుల బ్రాంచీల నుంచి రుణాలు పొంది ఉండొచ్చు. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.లక్ష వరకు మాత్రమే రుణ మాఫీ వర్తించేలా నియంత్రించడంతో పాటు డూప్లికేషన్/మల్టీపుల్ ఫైనాన్సింగ్‌ను నియంత్రించేందుకు మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ (జేఎంఎల్‌బీసీ) సమావేశాన్ని నిర్వహించాలి. ఇందులో బ్యాంకర్లందరూ తమ బ్యాంకుల ఏ, బీ, సీ జాబితాలను తీసుకొచ్చి ఇతర బ్యాంకుల జాబితాలతో పోల్చి చూడాలి. అన్ని బ్రాంచీల తుది జాబితాలను మండల తహసీల్దార్ సైతం పరిశీలించి చూడాలి. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్నారా? లేదా రుణ గ్రహీతలందరూ వ్యవసాయ భూములు కలిగి ఉన్నారా? అన్న విషయాన్ని తహశీల్దార్ పరిశీలించి చూడాలి. పరిశీలన అనంతరం ఏవైనా తప్పుడు క్లెయిమ్స్ ఉంటే తొలగించాలి. తర్వాత ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు బ్రాంచీల నుంచి రుణాలు పొందిన రైతు కుటుంబ సభ్యులను జేఎంఎల్‌బీసీ కమిటీ సభ్యులు గుర్తించాలి. వారి జాబితాల (డీ–లిస్టు)ను నిర్దేశిత నమూనాలో తయారు చేయాలి. జిల్లా సహకార ఆడిట్ అధికారి పర్యవేక్షణలో సహకార శాఖ ఆడిటర్లు ప్రాథమిక సహకార సంఘాలు, డీసీసీబీల ఏ, బీ, సీ జాబితాలను డీ జాబితాలతో పోల్చి చూడాలి. జిల్లా సహకార ఆడిట్ అధికారి తన పరిధిలోని మండలాలకు ఆడిటర్లను కేటాయించాలి. జిల్లా స్థాయి ఆడిట్ నివేదికను ఇవ్వాలి. జేఎంఎల్‌బీసీ రూపొందించిన డీ–జాబితాలను మండల స్థాయిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలకు అందుబాటులో ఉంచాలి.
- కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువబ్రాంచీల నుంచి రుణాలు తీసుకుని ఉంటే ఐటీ ఆధారంగా గుర్తించేందుకు బ్యాంకులు సమర్పించే తుది రైతుల జాబితా (సి–లిస్టు)ను విశ్లేషించి తుది డీ–జాబితాలను తయారు చేస్తారు.
- రైతులకు ఎన్ని బ్యాంకుల్లో ఎన్ని అప్పు ఖాతాలున్నా ఒక కుటుంబానికి ఒక లక్ష మేరకే రుణం మాఫీ చేయాలని నిర్ణయించారు.
- కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది పంట రుణానికి అర్హులైతే రూ. లక్ష మొత్తంలో ఉన్నవారందరికీ సమానంగా ఇస్తారు.
- స్వల్పకాలిక పంట రుణాలు 18 నెలల చెల్లింపు కాల వ్యవధి ఉన్న వాటికే మాఫీ వర్తిస్తుంది. ఉద్యాన పంటల కోసం పొందిన స్వల్పకాల రుణాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయి.
- రైతు కుటుంబాలను గుర్తించేందుకు ఏఈవో, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీల సాయం తీసుకుంటారు. వీరికి మండల తహసీల్దార్, ఎంపీడీవో, మండలవ్యవసాయాధికారి పర్యవేక్షకులు..
- తాత్కాలిక తుది జాబితా (జాబితా–ఈ)ను సంబంధిత గ్రామాలలో గ్రామ సభ నిర్వహించి ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా సామాజిక ఆడిట్ నిర్వహిస్తారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు. ఆ తర్వాత బ్రాంచ్‌ల వారీగా అర్హలైన రైతుల తుది జాబితాను లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా కలెక్టర్‌కు పంపుతారు.
- రైతుల వారీగా అర్హులైన వారి జాబితాను జిల్లాల్లో బ్యాంకర్ల మీటింగ్‌లో సమీక్షించి, రికార్డు చేసి దాన్ని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపిస్తారు. అదే ఐటీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ తిరిగి బ్యాంకుల వారీగా రైతుల వారీగా చెల్లించాల్సిన మొత్తం వివరాలను, ప్రభుత్వం మంజూరు చేయాల్సిన మొత్తాన్ని నిర్ణయిస్తుంది.

18.03.2020-ANDHRA JYOTHI:

Clipping-4



అసలు, వడ్డీ కలిపి కుటుంబానికి

# లక్ష మాఫీ

- బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలకూ
- 25 వేల లోపైతే వెంటనే ఒకే విడతలో మాఫీ
- అంతకంటే ఎక్కువ ఉంటే నాలుగు విడతల్లో
- మొత్తం బకాయిలు రూ.25,936 కోట్లు
- రుణమాఫీ పథకం అమలుకు ప్రత్యేక పోర్టల్
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం 12

ఆంధ్రజ్యోతి Wed, 18 March 2020 https://epaper.andhr

# అసలు, వడ్డీ కలిపి కుటుంబానికి లక్ష మాఫీ

**మార్గదర్శకాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

హైదరాబాద్, మార్చి 17(ఆంధ్రజ్యోతి): రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీ పథకం మార్గదర్శకాలు ఎట్టకేలకు మంగళవారం విడుదలయ్యాయి. అసలు, వడ్డీ కలిపి కుటుంబానికి రూ.లక్ష చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్వల్పకాలిక పంట రుణాలతోపాటు బంగారం తాకట్టు పెట్టి రైతులు తీసుకున్న పంట రుణాలు కూడా మాఫీ చేస్తామని ప్రకటించింది. పాత బకాయిల జోలికి పోకుండా రుణమాఫీకి నిర్ణీత కాల పరిమితిని విధించింది. 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబరు 11 మధ్య కాలంలో తీసుకున్న పంట రుణాలనే మాఫీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.జనార్దన్‌రెడ్డి.. రుణమాఫీ మార్గదర్శకాలతో కూడిన జీవో ఆర్టీ నంబర్- 148ని మంగళవారం విడుదల చేశారు. దీంతో 15 నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రవ్యాప్తంగా 40.66 లక్షల మంది రైతులకు రుణ మాఫీ ఫలాలు అందనున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ పథకాన్ని అమలుచేసింది. 2014 మార్చి 31 కటాఫ్ తేదీగా అప్పటివరకు ఉన్న బకాయిలను (రూ.లక్ష వరకు) మాఫీ చేసింది. ఇది నాలుగు విడతల్లో జరిగింది. అప్పుడు మాఫీ సొమ్మును సంబంధిత బ్యాంకులు, సహకార సంఘాలకు నేరుగా పంపించారు. ఆ తర్వాత 2018లో ముందస్తు ఎన్నికలప్పుడు కూడా సీఎం కేసీఆర్ మరోసారి రుణమాఫీ పథకం ప్రకటించారు. రూ.లక్ష వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. 2018 డిసెంబరు 11న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. 13న కేసీఆర్ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల తర్వాత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కటాఫ్ తేదీ (2018 డిసెంబరు 11) ప్రకటించారు. కానీ మార్గదర్శకాలు వెలువరించ లేదు. తాజాగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రుణమాఫీపై మరింత స్పష్టత వచ్చింది. రూ.25 వేల వరకు ఉన్న రుణాలు ఏకకాలంలో మాఫీ చేస్తామని, అంతకంటే ఎక్కువ ఉంటే నాలుగు విడతల్లో పంపిణీ చేస్తామని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. చెక్కుల ద్వారా పంపిణీ చేయాలనే నిర్ణయాన్ని కూడా వెల్లడించారు. మార్గదర్శకాలు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఇవీ రుణమాఫీ మార్గదర్శకాలు

- ప్రతి కుటుంబానికి రూ.లక్ష చొప్పున మాఫీ చేస్తారు.
- అసలు, వడ్డీ కలిపి రూ.లక్ష వరకు రుణమాఫీ వర్తిస్తుంది.
- బంగారం తాకట్టుపై తీసుకున్న పంట రుణాలకూ వర్తింపు.
- 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబరు 11 మధ్య రుణాలు తీసుకున్న, రెన్యువల్ చేసుకున్న బకాయిదారులంతా అర్హులే.
- కుటుంబ పెద్ద, జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లలను ఒక కుటుంబంగా పరిగణిస్తారు.
- లక్ష రూపాయల కంటే ఎక్కువ రుణం ఉంటే లక్ష వరకు మాఫీ చేస్తారు. మిగిలిన మొత్తాన్ని రైతులే భరించాలి.
- షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, అర్బన్ సహకార బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్నవారిని అర్హులుగా పరిగణిస్తారు.
- ఒకటికి మించి బ్యాంకుల్లో అప్పు ఖాతాలున్నా, ఎన్ని లక్షలు ఉన్నా ఒక కుటుంబానికి లక్ష మాత్రమే మాఫీ అవుతుంది.
- రూ.25 వేల వరకు ఒకే విడత (మొదటి)లో మాఫీ చేస్తారు.
- రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు బకాయిలు ఉన్న రైతులకు నాలుగు విడతల్లో (నాలుగేండ్లలో) మాఫీ చేస్తారు.
- రుణమాఫీ నిధులను చెక్కుల ద్వారా రైతులకు అందజేస్తారు. వాటిని ఎమ్మెల్యేల చేతులమీదుగా పంపిణీ చేస్తారు.
- స్వల్పకాలిక పంట రుణాలు (18 నెలల చెల్లింపు కాల వ్యవధి) ఉన్న వాటికే మాఫీ వర్తిస్తుంది.
- ఉద్యాన పంటల కోసం తీసుకున్న స్వల్పకాలిక రుణాలు కూడా ఈ పథకం పరిధిలో వస్తాయి.

## ఎవరికి, ఏ రుణాలకు మాఫీ వర్తించదు

- బ్యాంకు ఖాతాలు క్లోజ్ చేసిన రైతులకు
- రైతులు తీసుకున్న దీర్ఘకాలిక రుణాలకు
- కిసాన్ సంపత్తి (పంట ఉత్పత్తులపై తీసుకున్న) రుణాలకు
- ఒప్పంద (టై-అప్) రుణాలకు
- జాయింట్ లయబిలిటీ గ్రూపులు తీసుకున్న రుణాలకు
- రైతుమిత్ర గ్రూపులు తీసుకున్న రుణాలకు
- కౌలు రైతులకు పంపిణీ చేసిన 'రుణ అర్హత కార్డులు' (ఎల్ఈసీ కార్డులు) ద్వారా తీసుకున్న రుణాలకు
- రీ-షెడ్యూలు చేసిన రుణాలకు
- వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలకు
- వడ్డీ వ్యాపారుల వద్ద, చిట్‌ఫండ్స్‌లో తీసుకున్న రుణాలకు
- అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకుల్లో బంగారంపై రుణాలకు..
- రుణం తీసుకున్నప్పుడు బ్యాంకు వసూలు చేసే ప్రాసెసింగ్ ఛార్జీలు, లీగల్ ఛార్జీలు, ఇన్సూరెన్స్ ఇన్‌స్పెక్షన్ ఛార్జీలేవీ మాఫీ పరిధిలోకి రావు. ఇవేమైనా ఉంటే రైతులే భరించాలి.

## 40.66 లక్షల మంది రైతులు.. రూ.25,936 కోట్లు

రాష్ట్రంలో 40.66 లక్షల మంది రైతులు రుణమాఫీ పథకం పరిధిలోకి వస్తున్నారు. రూ.25,936 కోట్ల బకాయిల లెక్కను బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో బంగారం తాకట్టు పెట్టి పంట రుణాలు తీసుకున్న రైతులు 5.56 లక్షల మంది ఉన్నారు. వీరికి రూ.5,890 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇవన్నీ మాఫీ అవుతాయి. రూ.25 వేల వరకు బకాయి ఉన్న రైతులను ఒక కేటగిరీగా, రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు ఉన్న రైతులను రెండో కేటగిరీలో చేరుస్తారు. రూ.25 వేల వరకున్న రైతులకు ఒకే విడతలో మాఫీ చేస్తారు. వీరికి ఈ నెలలోనే నిధులు విడుదల చేసి, చెక్కులివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీరు 5.83 లక్షల మంది ఉన్నారు. వీరికి రూ.1,198 కోట్ల నిధులు అవసరం. మిగిలిన 34.83 లక్షల మంది రైతులకు రూ.24,738 కోట్ల నిధులు కావాలి. వీటిని ఏడాదికి రూ.6,225 కోట్ల చొప్పున నాలుగేండ్లలో (నాలుగు విడతల్లో) పంపిణీ చేస్తారు. వీరికి 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి రుణమాఫీ ప్రక్రియ మొదలవుతుంది. రుణమాఫీకి ప్రత్యేక పోర్టల్, ఐటీ సిస్టమ్ రూపొందించాలని ఏపీసీ జనార్దన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, M Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **K. Srinivas**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.449*

ఆంధ్రజ్యోతి Wed, 18 March 2020 https://epaper.andhrajyothy.com/c/50066423

18.03.2020-VELUGU-MAIN EDITION:

Clipping-7

## రైతు రుణమాఫీ గైడ్‌లైన్స్ విడుదల

# 25 వేలు ఒకేసారి

## కటాఫ్ డేట్ 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబరు 11

హైదరాబాద్, వెలుగు:

రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణాల మాఫీకి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది. వ్యవసాయ శాఖ కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. లక్ష రూపాయలకు మించకుండా స్వల్పకాలిక పంట రుణాలకు మాఫీని వర్తింపజేస్తూ రాష్ట్రప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అలాగే బంగారం తాకట్టుపై గ్రామీణ ప్రాంతాల్లో తీసుకున్న పంట రుణాలకు కూడా రుణమాఫీని వర్తింపజేసింది. కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేయనున్నారు. రైతు కుటుంబం అంటే భర్త, భార్య వారి మీద ఆధారపడి ఉన్న పిల్లలను పరిగణనలోకి తీసుకుంటారు. 2014 ఏప్రిల్ 1 నుంచి 2018 డిసెంబరు 11 మధ్య కాలంలో రైతులు తీసుకున్న, రెన్యువల్ చేసుకున్న పంట రుణాలు, వడ్డీలు కలిపి లక్షకు మించకుండా అర్హులైన వారందరికి పథకం వర్తింపజేస్తారు. రైతులకు చెక్కుల ద్వారా రుణమాఫీ మొత్తాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ పోర్టల్ ద్వారా డేటా కలెక్షన్ చేసి రుణమాఫీ లబ్ధిదారులను గుర్తించనున్నారు. తొలిదశలో రూ.25 వేలలోపు ఉన్న రుణాలు మాఫీ చేస్తారు. మిగతా లక్ష వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేస్తారు. బ్యాంకుల ప్రాసెసింగ్ ఫీజు, లీగల్ చార్జీలు, ఇన్సూరెన్స్, ఇన్‌స్పెక్షన్ చార్జీలు రుణమాఫీ పరిధిలోకి రావని వెల్లడించింది.

### వీటికి వర్తించదు

ఉద్యాన పంటలకు అడ్వాన్స్ రూపంలో తీసుకునే రుణాలకు మాఫీ వర్తించదు. అదే విధంగా రీషెడ్యూల్ చేసిన రుణాలు, టై అప్ లోన్స్, మూసేసిన క్రాప్ లోన్ అకౌంట్స్, రిటెన్ ఆఫ్ రుణాలకు జేఎల్‌జీ, ఆర్ఎంజీ, ఎల్ఈసీ రుణాలు రీస్ట్రక్చర్డ్, రీషెడ్యూల్ రుణాలకు తాజా రుణమాఫీ వర్తించదని ఉత్తర్వుల్లో పేర్కొంది. అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకుల్లో, వాటి బ్రాంచ్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నా వాటిలో తీసుకున్న బంగారు రుణాలు మాఫీకి వర్తించవు.



### అమలు మార్గదర్శకాలు ఇలా

రుణమాఫీ ప్రయోజనం రైతులకు అందించేందుకు ఒక ఐటీ వ్యవస్థ లేదా పోర్టల్‌ను వ్యవసాయ శాఖ తయారు చేయాల్సి ఉంటుంది. రైతుల సమాచారం కోసం, వారి రుణాల మొత్తం వంటివి ఫైనల్ చేసేందుకు దీనిని వినియోగించాలి. ప్రతి బ్యాంకు బ్రాంచ్, గ్రామాల వారీగా కటాఫ్ తేదీకి అనుగుణంగా ఇచ్చిన పంట రుణాలను నిర్దేశించిన నమూనాలో రైతుల జాబితా రూపొందించాలి. అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకుల శాఖల్లో పంట రుణాలుగా బంగారంపై పొందిన అప్పుకు మాఫీ వర్తించదు. అయితే కొన్నిచోట్ల గ్రామాల్లో సేవా ప్రాంతాలుగా ఉన్న అర్బన్, మెట్రోపాలిటన్ బ్యాంకుల్లో పొందిన రుణాలకు మాఫీ వర్తిస్తుంది. రెండు నమూనాల్లో (అనక్చర్ ఎ, అనక్చర్ బి) పొందుపర్చిన రైతుల జాబితా సమాచారాన్ని బ్యాంకు మేనేజర్ సరిపోల్చుకోవాలి. తరువాత రూ.లక్ష మించకుండా ఉన్న పంట రుణాల తుది జాబితాను అనక్చర్ సి నమూనాలో రూపొందించాలి. ఈ మూడింటిని లీడ్ బ్యాంకు మేనేజర్‌కు, జిల్లా కలెక్టర్‌కు పంపించాలి. కొందరు రైతులు ఒకే బ్యాంకు వేర్వేరు బ్రాంచ్‌లలో లేదా వేరే బ్యాంకులలో పంట రుణాలు తీసుకుంటే డూప్లికేషన్, డబుల్ పేమెంట్ అరికట్టేందుకు మండల స్థాయిలో సంయుక్త మండల బ్యాంకర్ల కమిటీ (జేఎంఎల్‌బీసీ) ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ రైతులు అన్ని బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను పోలుస్తుంది. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలతో ఎవరైనా రుణం తీసుకున్నారా, వ్యవసాయ భూములున్నవారేనా వంటిని చూస్తారు. అర్హత లేనివారుంటే తొలగిస్తారు. అనంతరం అనక్చర్ డిలో సమాచారం పొందుపరుస్తారు. జిల్లా సహకార శాఖ ఆడిటర్స్ ప్యాక్స్, డీసీసీబీలకు సంబంధించిన డి జాబితాతో పాటు ఎ, బి, సి జాబితాలను కూడా ధ్రువీకరించాలి. బ్యాంకులు అనక్చర్ సి, డిలను ఐటీ పోర్టల్‌లో స్క్రూటిని చేస్తారు. తాత్కాలిక తుది జాబితా సంబంధిత గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా సోషల్ ఆడిట్ నిర్వహిస్తారు. అభ్యంతరాలు ఉంటే స్వీకరించి వాటిని పరిష్కరిస్తారు. ఆ తరువాత బ్రాంచ్‌ల వారీగా అర్హులైన రైతుల తుది జాబితాను లీడ్ బ్యాంక్ మేనేజర్ జిల్లా కలెక్టర్‌కు పంపుతారు. రైతుల వారీగా అర్హులైన వారి జాబితాను జిల్లాల్లో బ్యాంకర్ల మీటింగ్‌లో సమీక్షించి, రికార్డు చేసి దానిని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి పంపిస్తారు. అదే ఐటీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ తిరిగి బ్యాంకుల వారీగా రైతుల వారీగా చెల్లించాల్సిన మొత్తం వివరాలను, ప్రభుత్వం మంజూరు చేయాల్సిన మొత్తాన్ని నిర్ణయిస్తుంది.

### అర్హులను గుర్తిస్తారిలా..

రైతు కుటుంబాలను గుర్తించేందుకు ఏఈవో, వీఆర్వో, పంచాయతీ సెక్రటరీల సాయం తీసుకుంటారు. తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయాధికారి పర్యవేక్షకులుగా ఉంటారు. రైతులకు ఎన్ని బ్యాంకుల్లో ఎన్ని అప్పు ఖాతాలున్నా ఒక కుటుంబానికి రూ. లక్ష మాత్రమే మాఫీ చేస్తారు. రైతు కుటుంబం అంటే కుటుంబ పెద్ద, భార్య, వారి మీద ఆధారపడి ఉన్న పిల్లలను పరిగణనలోకి తీసుకుంటారు. ఒకవేళ కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది పంటరుణానికి అర్హులైతే రూ. ఒక లక్ష మొత్తంలో ఉన్నవారందరికీ సమానంగా ఇస్తారు. స్వల్పకాలిక పంట రుణాలు 18 నెలల చెల్లింపు కాల వ్యవధి ఉన్నవాటికే మాఫీ వర్తిస్తుంది. ఉద్యాన పంటల కోసం పొందిన స్వల్పకాల రుణాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయి.